పోస్టాఫీసు పత్రిక సందా రేట్లు

సంవత్సరానికి	రూ. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
ఒకటి కాపీ	7 పైసలు
ఒకటి కాపీ వెల	10 పైసలు

* మూడు నెలలకు కన్నా తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

10-2014

సంపాదకుడు ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఎ.

Regd No. R 93

ఫ్లాట్ వేలం అమ్మకం

అలంపురా ప్రభుత్వ అస్పత్రి కొరకు, మహిళా మసీదు ఎదుట గల 800 చ. గజముల ఫ్లాట్ మరి వేలంలో పాటదారులకు 19-6-1966 ఆదివారం ఉ. 10.00 గంటలకు వేలంలో అమ్మబడును.

కమల్ ఆండ్ కంపెనీ, అక్షనీర్స్
38-2-640, హరిహర, హైదరాబాద్
(B. A. P.)

సంపుటి 19 సంచిక: 148 • • హైదరాబాదు శనివారం 18-6-1966 • • 4 పేజీలు 7 పైసలు

హైదరాబాదు జిల్లాకు అదనముగా 10వేల కొత్త టెలిఫోన్ లైన్లు

నాల్గో ప్రణాళికలో ఏర్పాటుకాగలవని జిల్లా మేనేజర్ శ్రీ కె. యల్. రెడ్డి వెల్లడి

హైదరాబాద్, జూన్ 17

హైదరాబాద్ జిల్లా టెలిఫోను విభాగంలో నాల్గో ప్రణాళికలో 10 వేల కొత్త టెలిఫోను లు అదనముగా 5 వేల కొత్త టెలిఫోన్ లైన్‌లు సమర్థవంతమగు జిల్లా మేనేజర్ శ్రీ కె. యల్. రెడ్డి వెల్లడించారు.

నేటి సదయము ఇక్కడ ఆయన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఈ విస్తరణ కార్యక్రమాలు రూ. కోట్లు వ్యయంకాగలదని ఆయన తెలిపారు. ఈ విస్తరణకార్యాక్రమ జిల్లాలో మొత్తం 36వేల టెలిఫోనులు పొందగలవు.

ప్రస్తుతం టెలిఫోను టారిఫ్ రేట్లను పెంచినందువల్ల ప్రజల ఫోను వాడకం తగ్గించినప్పటికీ ఉపయోగకరముగా టెలిఫోనులాభము ఆదాయము తగ్గిపోలేదా అని ఒక విలేకరి ప్రశ్నించగా ఆదాయం తగ్గిపోలేదని మేనేజర్ తెలిపారు.

టెలిఫోను వాడకందార్ల సంఖ్య మీతగ్గలేదని, ఆదాయం క్రమముగా వృద్ధి అవుతున్నదని, ప్రస్తుతం రేట్లు పెంచినదానికన్నా ఆ పెంపు తొమ్మిదిన తెల్లించవలసివారి ఫోనులను తొలగించడం లేదని శ్రీ కె. యల్. రెడ్డి స్పష్టీకరించారు.

టారిఫ్ టెలిఫోన్ టారిఫ్ రేట్లల్లో కూడా కొద్దిపుంపులు జరిగినా, వాటివల్ల టారిఫ్ శాస్త్రకూడా తెలియనుచున్నాయని, అందువల్ల దక్షతాపూర్వక శాస్త్రోపయోగ కాత్తర్ వ్యవస్థ పెరుగవలసి ఆయనతెలిపారు.

సాగర్ ప్రాజెక్టుకు ధనాభావం అడ్డు కాదు

కేంద్రాహార శాఖ సహాయ మంత్రి అభిప్రాయం

విజయపురి, జూన్ 17

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణం విద్యుత్ శాఖకు ధనాభావం ఒక ఆటంకం కాదని కేంద్రాహార శాఖ సహాయమంత్రి శ్రీ వి. గోవిందమీనన్ నిన్న ఇక్కడ అన్నారు.

కేంద్ర సహాయ మంత్రి నిన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించారు.

ఈ ప్రాజెక్టు ద్వారా ఒక్క ఆంధ్ర ప్రదేశ్ మాత్రమే కాక యావత్ దేశమూ లాభపడుతుంది కాబట్టి ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలని కూడా శ్రీ వి. గోవిందమీనన్ అభిప్రాయం వెల్లడించారు.

"నాగస్వరం" కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 17

జూన్ 18 వ తేదీ శుక్రవారం 8.30 గంటలకు ఆకాశవాణి జాతీయ సంగీత కార్యక్రమ సందర్భంగా శ్రీ దక్షిణామూర్తి పిళ్ళై ఆయన ఇద్దరు కుమారులు శ్రీముత్తు కుమారస్వామి, శ్రీ వైద్యనాథన్ నాగస్వర కచేరి ప్రసారం చేస్తారు. అదుకరాలు మంచి నాగస్వర వాద్యంలో ప్రఖ్యాతి వహించిన కుటుంబంలో పుట్టి తమ తండ్రి శ్రీ వి. పిళ్ళై లోయిలో రామస్వామి పిళ్ళవద్దకి శ్రీ పిళ్ళై తన తొమ్మిదో యేటనుంచి నాగస్వరం అభ్యసించారు.

"జేటి జేటు" శబ్దచిత్రం ప్రసారం

జూన్ 19 ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం, "జేటి జేటు" అన్న హిందీ చిత్రం పాటలు శబ్దచిత్రాన్ని. వివిధ భారతి చిత్రధ్వని కార్యక్రమం క్రింద ప్రసారం చేస్తుంది.

యాత్రాల దిగుమతికి పోలండ్‌తో ఒప్పందం

బుడాపెస్టు, జూన్ 17

భారత దేశానికి, హంగ్‌రీ పరస్పరం దిగుమతి చేయుటకు ఏర్పరచే ఒప్పందం భారత-హంగరీ దేశాలమధ్య జరిగింది.

హంగ్‌రీ ప్రభుత్వ ప్రతినిధి పాలన సంస్థకి హంగరీ భారతదేశానికి పంపుటకు ఈ ఒప్పందం దోహదంచేస్తుందని నిన్న విడుదలయిన అధికార ప్రకటన వివరిస్తున్నది.

అల్యూమినియం కర్మాగారాలు, ఉక్కు గొట్టాలు తయారుచేసే ఫ్యాక్టరీలు, లోహపట్టీలను కర్మాగారాలు, గ్యాస్ నిలిపిడర్లు తయారుచేసే ఫ్యాక్టరీలు అతిశక్తివంతమైన విద్యుత్పరికరాలకి ఉపకరించే పరికరాలు తయారు చేసే కర్మాగారాలు దిగుమతిగగుటకు అవకాశం ఏర్పడింది.

ఫ్రెయినర్ విమానాలు ఢీకొని ముగ్గురి మృతి

ఇంకాని విమానాశ్రయంపై దుర్ఘటన

అలహాబాద్, జూన్ 17

ఇక్కడికి అరుమైళ్ళదూరాన గల ఇంకాని విమానాశ్రయంమీదనే ఈ ఉదయం రెండు ఫ్రెయినర్ విమానాలు ఢీకొన్నవి. ప్రమాదంలో ముగ్గురుచనిపోయారు; ఒకరు గాయపడ్డారు. ఇంకాని లోగల ఐ. ఏ. ఎఫ్. ట్రైనింగ్ కేంద్రం సంస్థకుచెందిన విమానాలివి.

ఇవి ఢీకొన్న వెంటనే గాయాలకు ఒక శిక్షకుడు, ఇద్దరు శిక్షణార్థులు మృతులైనట్లు తనిఖీలో తేలింది. ఒక శిక్షణార్థి పైనికానువారికి కొంపోయారు.

ఈ ప్రమాదం 150 నుండి 200 అడుగుల ఎత్తున జరిగింది. తీరిపై విశాలమైన ప్రదేశం ఉన్నది.

ఎన్నికల్లో అభ్యర్థుల్ని నిలుపరాదని కమ్యూనిస్టుపార్టీపై నిషేధం

జ్యూనోస్‌ఐర్స్, జూన్ 17

జాతీయ స్థాయిలో జరిగేఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థుల్ని నిలుపరాదని నిషేధిస్తూ న్యాయమూర్తి లూయీరోడ్రైగ్యూస్ నిన్న తీర్పుజారీ చేశారు. జాతీయ రాజకీయ స్థాయిలో కమ్యూనిస్టుపార్టీ చట్టబద్ధమైనస్థాయి తిరిగి లభించ అయిన అన్నారు.

సైనిక చర్యలకు రోదసీవినియోగం

తొలిచర్యగా అమెరికాచే సైనిక వార్తా ప్రసారాని కుపకరించే ఉపగ్రహం ప్రయోగం

కేప్‌కెనడి, జూన్ 17

అటాస్-3 రాకెట్‌తో అమెరికా నిన్న ఎనిమిది ఉపగ్రహాలను ప్రయోగించింది. ఇందులో ఏడు మిలిటరీ సంబంధమైన వార్తాప్రసారానికి వినియోగపడతాయి.

ఈ ఉపగ్రహాలు ఒకదాని కొకటి 108 మైళ్ల ఎడంగా ఉండి భూమిచుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి.

అనుకున్నట్లు ఇవి పరిభ్రమణాన్ని పనిచేయటం ప్రారంభించితే అమెరికా పైగాన్‌లమధ్య వార్తా ప్రసారానికి వినియోగపడతాయి. ఎనిమిదవ ఉపగ్రహం పరిశోధనా కార్యాలకి ఉపయోగపడుతుంది

రష్యా విమర్శ

కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగించటాన్ని ప్రపంచవ్యాప్త సైనికవార్తా ప్రసార సౌకర్యానికి అమెరికాచేస్తున్న తొలి ప్రయత్నంగా టాస్ వార్తాసంస్థ వ్యాఖ్యానించింది.

అమెరికాలో విడుదలైన ఈ సంస్థ వాఖ్యలో ప్రపంచంలోని అమెరికా సైనిక స్థావరాలన్నిటిని కలిపే వార్తా ప్రసార సౌకర్యాన్ని ఏర్పరుచుటకూ ముఖ్యంగా దక్షిణ వియత్నామ్‌లోని తమ సైనికులతో సంబంధాలు ఏర్పరుచుకొనుటకూ అమెరికా ప్రయత్నించినదని పేర్కొన్నారు.

ఐదేళ్లకు తపాలారేట్ల హెచ్చింపు

జూన్ 20 నుండి అమలు

న్యూఢిల్లీ, జూన్ 17

రూపాయి విలువ మార్పుకారణంగా తగ్గింపు కారణముగా భారత ప్రభుత్వము విదేశీ తపాలా రేట్లను హెచ్చిస్తూ ప్రకటన చేసింది. ఈ రేట్ల హెచ్చింపు జూన్ 20 నుండి అమల్లోకి వస్తుంది.

భారతదేశంలోని "ఇన్‌లాండ్" రేట్లు సింహళం, నేపాల్, పాకిస్తాన్లకు వర్తిస్తాయి

అన్ని ఇతర దేశాలకూ ఉత్తరాలకు గాను 20 గ్రాముల అయువరకు 50 పైసలు, ఆపైన ప్రతి 20 గ్రాముల ఎరకూ (అలోపున ఉన్నాసరే) 30 పైసలు హెచ్చింపుకట్టు ఉంటాయి.

విదేశాలకు వాడే పోస్టు కార్డుఖరీదు 30 పైసలు, రిప్లయికార్డు ఖరీదు 60 పైసలు, ముద్రింపబడిన పత్రికలవంటివి పత్రాలవంటివి అయితే 50 గ్రాముల అయువరకూ 30 పైసలు, ఆపైన ప్రతి 50 గ్రాములకు (అలోపున సహా) పరే ఆదాయముగా 15 పైసలు అవుతుంది.

సారవాక్ నూతన ముఖ్యమంత్రిగా స్లీ

మలేషియా ప్రధాని నియామకం

కుచింగ్, (సారవాక్), జూన్ 17

సారవాక్ ముఖ్యమంత్రిగా చాటో స్లీఫెన్ కలాంగ్ నింగాన్ స్థానానికి పెంగ్లూ ధాన్స్లీ నేడు ప్రమాణం స్వీకరించాడు. చాటోనింగాన్ రాజీనామాను నిన్న ప్రకటించినందున మలేషియా ప్రధాని టుంకుఅబ్దుల్ రహమాన్ నూతన ముఖ్యమంత్రిగా పెంగ్లూస్లీని నియమించాడు.

సారవాక్ మలేషియా ఫెడరేషన్‌లోని భాగం.

మలేషియా పార్లమెంటు తనపై అవిశ్వాస తీర్మానం ఆమోదించితేనే తాను రాజీనామా చేస్తానని చాటో అన్నాడు.

బొటాటో లాండ్‌కు అక్టోబరు 4న స్వాతంత్ర్యం

లండన్, జూన్ 17

బొటాటో లాండ్ దేశం అక్టోబరు 4న స్వతంత్ర దేశంగా అవతరిస్తుంది. దాని తెలిపారో అనుమానాన్ని ఇవ్వబడుతుంది. ఈ విషయం దేశీయుడు అతిశాంత పూర్వకముగా ప్రకటించబడింది.

మావో ఆదేశాంపైననే చైనాలో మేధావుల ఏరివేత

హాంగ్ కాంగ్, జూన్ 17

ప్రస్తుతం చైనాలో సాగుతున్న రచయితల మేధావుల ఏరివేత కార్యక్రమం కైనీస్ కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ మావోత్సేతుంగ్ ఆదేశాల మనుసరించి ప్రారంభమైనదని విముక్త దళం దినపత్రిక నేడు ప్రకటించింది.

పీకింగ్‌లో అధికారంలోవున్న చైనా రక్షణ మంత్రిత్వశాఖ దినపత్రిక ఈ విషయాలు తెలుపుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకించే అభివృద్ధి విరోధులు చైనా బూర్జువాలను ఎక్కడికక్కడ ఏరివేయాలని చైర్మన్ మావో ఆదేశాలు జారీచేశారని తెల్లడించినది.

ఇప్పుడు చైనాలో పదాలు తేడం తగ్గా ఈ ఏరివేత కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నది.

ఉత్తర వీట్నాం దళాలచే 3 అమెరికన్ విమానాల కూల్చివేత

హాంగ్ కాంగ్, జూన్ 17

ఉత్తర వీట్నాం సైనిక దళాలు నిన్న మూడు అమెరికన్ విమానాలను కూలదోసి ఒక విమానాన్ని తోడబుడ్డి పట్టుకున్నాయి.

అత్యాధునిక పరికరాలు ప్రయోగించి దగ్గరగావున్న సముద్రతీర ప్రాంతంలో ఒక అమెరికన్ కమాండో కాన్వాయ్‌ను కూడా ఈ దళాలు ముంచివేసినట్టు సదరు వార్తా సంస్థ తెలుపుతోంది.

చట్టవిరుద్ధ కార్యకలాప నిరోధానికి ఆర్డినెన్స్

వేర్పాటువాద ఉద్యమాల్ని అణచేందుకు రాష్ట్రపతిచే జారీ: పదేళ్ల దాకా శిక్ష విధింపు అవకాశాలు

న్యూఢిల్లీ, జూన్ 17

చట్టవిరుద్ధ కార్యకలాప (నిరోధక) ఆర్డినెన్స్ 1966.ను ఈ వేళ రాష్ట్రపతి జారీచేశారు.

వ్యక్తులు, సంస్థలు జరిపించే చట్టవిరుద్ధ కార్యకలాపాల్ని అణచేందుకు చర్యలు తీసుకోడానికి ఈ ఆర్డినెన్స్ ద్వారా అధికారం లభిస్తుంది.

చట్టవిరుద్ధ కార్యక్రమాలంటే భారతదేశంనుండి ఒక ప్రాంతమునాని, భారతయూనియన్ నుండి ఒక రాష్ట్రానికి లేదా ప్రభుత్వానికి వేర్పాటునకు ప్రయత్నించడం అందుకు పోత్సహిస్తూ ఎవరైనా ప్రచారము చేయడము చట్టవిరుద్ధ కార్యక్రమంగా నిర్వచించబడ్డాయి. కక్షుకు ప్రయోజనకరంగా ప్రచారంచేయడం, భారతప్రాంతానికి సంబంధించి గాని సార్వభౌమాధికారాన్ని నష్టపరచేయడము, దేశసమగ్రతను వైతళ్ళకు భంగకరవడం, చట్టబద్ధముగా ఏర్పాటైన ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నించడం మున్నగునవన్నీ కూడా చట్టవిరుద్ధ కార్యక్రమాలుగానే ఆర్డినెన్స్‌ద్వారా స్పష్టపరుచబడ్డాయి.

ఈ కార్యక్రమాలకు పూనుకొనే వారికి ఈ ఆర్డినెన్స్‌ద్వారా నేరస్తులకి అధికారాలు వేళ్ళదాకా పైలు శిక్ష విధించబడవచ్చు. ఇటువంటి కార్యక్రమాలకు దోహదపడే వ్యక్తుల్ని కూడా శిక్షించవచ్చు

ఆర్డినెన్స్ ప్రకారం చట్టవిరుద్ధ కార్యక్రమాలలో ఒక సంస్థ పేరైనా పాల్గొంటున్నది తేలితే శిక్షించుటకు ఒక ట్రిబ్యునల్ ఏర్పాటుచేయబడుతుంది.

ఆర్డినెన్స్‌లో 17 సెక్షన్ ప్రకారం ఈఆర్డినెన్స్ కిందివచ్చే ఏవేనా నియమాలు ముందుగా కేంద్రము అనుమతితోనే తప్ప కేంద్రం నియమించిన అధికారి అనుమతితోనే నిర్బంధస్థానము చేపట్టరాదు.

1958 నాటి రాజ్యాంగపు 16 వ సవరణ చట్టం ప్రకారం భారతదేశపు సార్వభౌమాధికారాన్ని నిలబెట్టినప్పుడు రద్దుపరిచేందుకు ప్రభుత్వానికి అధికారాలు సంక్రమించాయి, ఈరాజ్యాంగ సవరణచట్టం కన్నా అనువయిన చట్టంచేయాలని విల్లు ప్రవేశపెట్టదలిచారు. ప్రస్తుతపార్లమెంటు సమావేశంలోనే ఈ బిల్లు ప్రవేశపెట్టదలిచినా సమయం లేకపోయింది. అవసరము తోడ్పడుచున్నదని ఇప్పుడు ఆర్డినెన్స్ జారీచేశారు.

హల్యానగరంలో మార్షల్ లా

హల్యా, జూన్ 17

దక్షిణ వీట్నాంలో సైగాన్‌కు ఉత్తరదిశలోవున్న హల్యానగరం గత మూడు మాసాలనుండి కొద్దుల వ్యతిరేక పోరాటం తరువాత కూడా గత రాత్రి సైగాన్ సైనిక ప్రభుత్వ వశమైపోయింది. నేటి ఉదయంనుండి ఈ నగరంలో వెంటనే అమలులోకి వచ్చేలా మార్షల్ లా విధించారు.

గత రాత్రి పారాట్రూపర్లు రిలాలీలు దిగి నగరలోకి రాగానే స్థానిక సైనిక దళానికి చెందిన ఇన్‌ఫ్యాంట్రీ డివిజన్ సైనికులు పారాట్రూపర్లను ఎదిరించే నిమిత్తం సైనిక కార్యాలయం చుట్టుముట్టు సర్వసిద్ధంగా వున్నారు.

ఆ తరువాత నగరంలో గుర్తింపు కార్డులను తనిఖీ చేయడానికి ఇళ్లను సోదాచేసే విషయంలో సహకరించడానికి స్థానిక సైనిక దళాలు తిరస్కరించాయి.

ప్రజల్లో ఐక్యత, దృఢనిశ్చయం అత్యావసరం

అప్పుడు మనల్ని ఏ శక్తీ ఓడించలేదని క్రిందుపరచలేదనీ ప్రధానిప్రబోధం: యు. పి. నరిహద్దు ప్రాంతాల్లో పర్యటన

చెహారి) యు పి.), జూన్ 17

"భారతీయులంతా ఐకమత్యంతోనూ, దృఢనిశ్చయంతోనూ ఉంటే ఏ దేశమూ మనల్ని ఓడించజాలదు, క్రిందుపరచజాలదు" అని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

మన సరిహద్దులకు పాహారాలుగా నిలిచిన మన జవాన్‌లు సంరక్షిస్తున్నారు. అయితే ఐక్యతమైనదృఢనిశ్చయంతో ఐకమత్యంతో వ్యవహరించినే ప్రజల మద్దతు వారికి కావాలి అని శ్రీమతి ఇందిరా అన్నారు.

చెహారిలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరాగాంధి చెహారి తదితర యు పి ఉత్తర సరిహద్దు ప్రాంతాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ అనేక పథకాలు ఈ ప్రాంతాలమీద దాడులు జరిగి ఉన్నాయనీ ఇక్కడ రక్షణ ఏర్పాట్లు పటిష్ఠము కావించవలసిన అన్నారు. ఇక్కడి ప్రజల ప్రత్యేక పరిస్థితుల్ని అవగాహన చేసుకోవడానికి తాను ఈ సరిహద్దు ప్రాంతాలలో, ఈ దుర్గిత ప్రదేశాలలో ఉద్దేశపూర్వకంగా పర్యటనకు వచ్చినట్లు ఆమె చెప్పారు

అర్థిక పరిస్థితుల్ని గురించి ఆమె ప్రస్తావిస్తూ దేశవైశాల్య పాధ్యత కొద్ది పోరాటాలు అవసరమని తప్పించి పరిష్కారమైనదే దేశమూ ప్రగతి కాలదేశేరదని అన్నారు. కష్టమూని తెరిచేలోగా వైశాల్య స్థితి ఉత్పన్నమవుతుంది, కష్టపడి పనిచేయాలి, వైశాల్య పాధ్యతలేనం అవసరమైనంతగా మనం కష్టించకపోతే. కొంతకాలం చిరునవ్వుతో కష్టాలను దేశస్తులు సహిస్తే భారత దేశం ప్రగతి పథంలోకి వస్తుంది అని శ్రీమతి ఇందిరాగాంధి ప్రబోధించారు.

ఇక్కడి నరేంద్ర మహిళా విద్యాలయానికి చెందిన ఒక అనువర్తిని ఆమె సేదు పాఠంపంపారు. సమాజ ప్రగతికి మహిళా విద్య అత్యావసరమనీ ఇటువంటి విద్యాసంస్థలే ప్రజల సాంఘిక ఆర్థిక పరిస్థితుల్ని జాగురపరచగలవనీ ఆమె అభిప్రాయపడ్డారు.

ప్రధాని పెట్ట ఈ పర్యటనలో యు. పి. ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ ఉన్నారు. ఆమె పరే ద మహిళా విద్యాలయంలో చెహారి స్టేడియంకు ప్రారంభోత్సవం జరిపింది. చెహారిలో కార్యక్రమానంతరం హెలికాప్టర్‌లో ప్రధాని ఉత్తర కాశి వెళ్లారు.

దక్షిణ వీట్నాం బౌద్ధుల ఉద్యమ నిరసన

ప్రపంచ బౌద్ధ సాంఘిక సంస్థ అధ్యక్షురాలి ప్రకటన

జాంకాక్, జూన్ 17

ప్రపంచ బౌద్ధుల సాంఘిక సంస్థ అధ్యక్షురాలు, ప్రముఖ కొద్ది కవిత అయిన యు కాంతి పూర్ణి విస్పష్టముగా దక్షిణవీట్నాంలోని బౌద్ధులు కాథలిక్‌యాలను బౌద్ధ సంస్థాన్ని మీరాయించి వ్యవహరిస్తున్నందుకు తీవ్రంగా విరసపడింది.

ప్రపంచ బౌద్ధ సాంఘిక సంస్థ కేంద్ర స్థానం జాంకాక్‌లో ఉంది. సింహళంలో ప్రపంచ బౌద్ధ మండలి ఉంది. ఈ రెండు సంస్థలకు దక్షిణ వీట్నాం బౌద్ధ సంస్థ ఒక విస్పష్టతేమీ దక్షిణ వీట్నాంలో అధికారంలోవున్న సైనికాధికారులకు, అమెరికా ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమకు సహాయంచేయాలని కోరింది. ఈ విస్పష్టతపై యుకాంతి పూర్ణి విస్పష్టాయి ప్రకటనచేస్తూ బౌద్ధులు దక్షిణ వీట్నాంలోపలి రాజకీయాల్లో పాల్గొడం బౌద్ధ మత విరుద్ధం అన్నది. వారి లో సంఘటనలేయ తలిగించుటేలేదు. దక్షిణ వీట్నాం బౌద్ధులు ఇప్పుడు అసలు బౌద్ధులేనా అని అభిప్రాయం అని ఆమె పేర్కొన్నది

జాన్సన్-విల్సన్ చర్చలు

వాషింగ్టన్‌లో వచ్చేనెలలో

లండన్, జూన్ 17

అమెరికా అధ్యక్షుడు జాన్సన్, బ్రిటిష్ ప్రధాని హెరాల్డు విల్సన్‌లు వాషింగ్టన్‌లో వచ్చేనెలలో మూడో వారంలో కలిసి ప్రపంచ విషయాలపై చర్చలు జరుపుకొనుటకు ఇక్కడ ప్రతిపాదించబడింది అయితే ఈ సమావేశానికి పరిష్కారకేంద్రాలు నిర్ణయము కాలేదు.

నూతన పాఠశాల స్థాపనకు ప్రమాణాల రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, జూన్ 17

రాష్ట్ర విద్యాశాఖలకు కేంద్ర విద్యా వ్యవహారాల మంత్రిత్వశాఖ కొత్తగా పాఠశాలలు నెలకొల్పడ శేషగు క్రిందటగ జరిగినప్పుడు ఉపాధ్యాయులు, భవనాలు, సౌకర్యవంతమైన ఆటస్థలాలు, ఇతర సౌకర్యాలు విషయములో నిర్దిష్ట ప్రమాణాలు పాటించాలనీ ఇటువంటి ప్రమాణాలు లేని పాఠశాలలు కొత్తగా నెలకొల్పడమంటానూ లేదా గుర్తింపు మంజూరు చెయ్యడమంటానూ చూడకుండా కేంద్ర కేంద్రం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాసింది. పరిస్థితుల ప్రకారం పాఠశాలలు పేర్కొన్నట్టు కావడంలేదా అటువంటి పాఠశాలలు గుర్తింపు లభించడంవల్ల ప్రస్తుతము ఉన్న విద్యా సంస్థల అభివృద్ధికి ఆటంకమవుతున్న క్రమే విపరీతమవుతుంది. కనుక ఈ విషయాలను దేశంలో అన్ని పాఠశాలలోనూ గట్టిగా అమలు పరచడం ఎంతయినా అవసరమని కూడా రాష్ట్రాలకు కేంద్రం తెలియచేసింది.

ఈనెల 18, 19 వ తేదీలలోనూ జరుగనున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రుల సమావేశంలో పరిశీలించే ఒక పత్రంలో కొత్తగా స్థాపించే విద్యా సంస్థలు భవనాలు, విద్యార్థుల దరిలో అయితేనేమి ఇతర సౌకర్యాలు కల్పించడంలో అయితేనేమి స్థానిక ప్రజల సహాయ సహకారాలు ప్రశంసనీయం గా పరిగణించాలని కేంద్రం సలహా ఇచ్చింది.

అవినీతి ఉద్యోగులపై చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 17

1965 డిసెంబరులో అమలైన 8 నెలల కాలంలో కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యాలయ పాయలాకు చెందిన 17 మంది జూనియర్ ఉద్యోగులపై ప్రభుత్వ స్థోత్సవంలోపాల్గొనవలసిన చిరుచర్యలు తీసుకోవడం జరిగిందని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి ప్రకటనలో తెలియచేసింది. ఆ ప్రకటనలో యిలా యిలా వుంది: ఆ 17 మందిలో అనుగురిపై తీవ్ర చర్యలు గైకొన్నారు. కార్యాలయంలోని జాతీయ పాడి పరిశ్రమ సంస్థలో స్టోరుకీపరు శ్రీ శాంతారామ్ స్టోరులోని వస్తువులను అపహరించినందుకు ఆయనను ఉద్యోగంనుంచి బర్తరఫ్ చేశారు. జోధ్‌పూర్‌లోని కేంద్ర అనావృష్టిపరిశోధనా సంస్థలో జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్ ప్రభుత్వ రిజర్వుడులను మోసిచేసినందుకు ఉద్యోగ నుండి తగ్గించబడింది మరో ముగ్గురు శిక్షకు పోకుండా తగ్గించారు.

మానవ సంచారానికి వీలుగా చంద్రగోళపుటుపరితలం

సర్వేయరు పంపిన చిత్రాలు సూచిస్తున్నట్లు అమెరికా శాస్త్రవేత్తల ప్రకటన

వాషింగ్టన్, జూన్ 17

అమెరికా చంద్రమండలానికి పంపిన సర్వేయరు పంపిన 10,338 చిత్రాలను పరిశీలించిన విదన చంద్రగోళపు ఉపరితలం గట్టిదేనని తేలిందని సర్వేయరు కార్యక్రమ వైస్ ప్రెసిడెంట్లు ప్రతినిధులకు వివరించారు.

జూన్ పొంతన తేదీన సర్వేయరు దిగిన ప్రదేశం కొంతవరకు మెత్తగానే ఉన్నదని, గుట్టలూ, ఎత్తుతేలాండలూ ఆ ప్రదేశంలో ఉన్నాయనీ వివరించారు

సర్వేయరు చిత్రీకరించిన ప్రాంతములో అడుగుకుండి కొన్ని అడుగుల వరకూ వెడల్పున అగడ్తలున్నట్లు కనబడిందన్నారు.

చిన్నగుండ్రాళ్లు, రాళ్ళు ఉన్నాయనీ, గుండ్రాళ్లు అంగుళములో మూరవంతు పరిమాణంలో కూడా ఉన్నాయనీ, రాళ్ళు మూడు అడుగుల మందం కలవి కూడా కనుపించాయనీ చెప్పారు.

చంద్రగోళపు ఉపరితలం మీద ధూళిఉన్న మూరనలు కనుపించాయన్నారు.

సర్వేయరు తీసిన ఫోటోలు ఇప్పుడు అమెరికా శాస్త్రవేత్తలు కలిసి ఉపగ్రహాన్ని పరిశీలించారు. అమెరికన్ ఎస్పరోస్టు ఇక్కడ ప్రాంక్లిన్ సైన్సు అమెరికా ప్రభుత్వ వాణిజ్య శాఖవారూ కలిసి ఉపగ్రహాన్ని పరిశీలించారు. తొంభయి కంపెనీ ప్రయోగము అమెరికా మరియు మ్యాసాలో ఉపగ్రహాలు కలిసి ఉపగ్రహాన్ని పరిశీలిస్తున్నారు.

గత వారం ఉపగ్రహం తొంభయిలో అరిగింది. ఉపగ్రహం కొత్త పరిధిలో 1 30 గంటలకు ఉపగ్రహాన్ని పరిశీలించి తీసిన ఫోటోలు ఇప్పుడు అమెరికా శాస్త్రవేత్తలు కలిసి ఉపగ్రహాన్ని పరిశీలించారు. ఈ ఫోటోలు ఇప్పుడు అమెరికా శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు.

దిగబడిపోకుండా మనిషి తండ్రి గోళపు ఉపరితలంమీదనడిచే విధమున్నదని కూడా అమెరికా శాస్త్రవేత్తలు తెలిపారు.

చంద్రగోళపు ఉపరితలం ఇసుక మీద రాళ్ళు గట్టిగా లోతువరకూ ధూళి ఉన్నదనీ మనిషి అందులో కూరుకుపోతాడనీ గత దళ్ళాలాలుగానూ భావించబడుతున్నది

చంద్రగోళపు ఉపరితలం గట్టిగా వున్నది కనుక మనిషి నడిచేవిధంగా దృఢంగా నిర్మించితే అంతరిక్ష నౌకలు మీద దిగగలదని సర్వేయరు ప్రోగ్రాం అధినేత విలియం బ్రాడ్‌ఫీల్డ్ చెప్పారు.

వరంగల్‌లో జూన్ 24వ ప్రధానికి పౌరసన్మానం

వరంగల్, జూన్ 17

వరంగల్‌కు జూన్ 24వ రానున్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి పౌరసన్మానం చేయాలని వరంగల్ పురపాలకసంఘం నిర్ణయించినది.

అరోజే ప్రధాని బహిరంగసభలో ప్రసంగిస్తూ, అతనుపాక శాసనసభ్యుడు వైద్యశాలాల ముఖ్యోద్దేశాలకు ప్రారంభోత్సవం కూడా చేస్తారు.

నేడే చూడండి!

విశాల హృదయాలు

డా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి,

రహత్ మహల్

ముషీరాబాద్

ఆటలు: 3.30, 6.00, 8.30

నేడే చూడండి

నవరాత్రి

ఐనంత్-హైదరాబాద్

ఆటలు: 2.30, 6.00, 9.30

నవయుగ

16వ సంయుక్త వారం

విశేషం తెచ్చిన విజయగాథాత్మకం

దిల్ దియా దర్ద్ లియా

(ఈస్ట్‌మన్ కలర్)



డా॥ దిలీప్ కుమార్, వహీదా రెహమాన్, ప్రాణ్, రెహమాన్, శ్యామ్, సజ్జన్, జానీవాకర్.

దర్శకుడు: ఎ.ఆర్. కార్దార్ సంగీతం: నౌషాద్

నౌరంగ్- హైదరాబాద్

ఆటలు: 2.45, 6.00, 9.30

ప్యారడైజ్- సికింద్రాబాద్

ఆటలు: 3.00, 6.30, 9.30

మరియు ప్రకాశ్ శారదా గుల్బర్గా బాంబేడ్ విజయ థియేటర్

"అమెరికాలో వ్యోమ పరిశోధన"

మద్రాసులో ప్రదర్శనం

మద్రాసు, జూన్ 17

"అమెరికాలో వ్యోమ పరిశోధన" అన్న ప్రదర్శనకు సిన్సినాటి యూనివర్సిటీ ప్రొఫెసరు ఎడ్వర్డు పి. మైకాలీగారి ఇంజనీరింగు కాలేజీలో నేటి నుండి జరుగుతున్నది. ఇంజనీరింగు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎస్. హెగ్డే ప్రారంభోత్సవం జరుపుతారు. ఫొటోలో ఈ ప్రదర్శనం ఏర్పాటుచేయబడింది.

ఇందులో రంగుల ఫోటోలు, టెంటు ఫోటోలు, మూనూలు ఫోటోలు ఉన్నాయి. వ్యోమపరిశోధన రంగములో అమెరికా కృషిని ఈ ప్రదర్శన వివరిస్తుంది. ఇందులో ఉపగ్రహాలు, వ్యోమనౌకల నమూనాలు 18 ఉన్నాయి.

ఈ ప్రదర్శనాన్ని జూన్ 18 నుండి జులై 2వ తేదీవరకు రోజూ సాయంత్రం 3 గంటలనుండి 8 గంటలవరకు అందరూ ఉచితంగా చూడవచ్చు.

ఈ ప్రదర్శనాన్ని విజయవాడ దక్షిణాన మరి తొమ్మిది కేంద్రాలలో కూడా ఏర్పాటుచేస్తారు.

చాంద్రమాన వికారి నామ సం॥
జ్యేష్ఠ కృష్ణ అమావాస్య
రా॥ 1-39 రోహిణి ఉ॥ 7-53
వర్జ్యం 7-0 మొ॥ 2-32 వరకు
(శ్రీశార్వరి సంవత్సరం: 28-3-1966)
8-8-1888 శనివారము

గోలకొండ పత్రిక

ధర రూ. 35280

1966 జూన్ 18 శనివారం

ప్రైవేటు పాఠశాలలు: ప్రభుత్వ బాధ్యత

—(శ)—

ఈ శతాబ్దంలో క్రమంగా విద్యా బోధన, విద్యా ఆర్జన ఆర్థిక దృష్టితో మాత్రమే జరుగుతున్నాయి. విద్యా అధ్యయనం జిజ్ఞాసకు, మానవ వికాసానికి, పాండిత్యానికి కాకుండా వెంటనే ఆ విద్య సర్టిఫికెట్ల రూపంలో చేతులలో నిలిచి ఏదో ఉపాధికి దిక్సూచిగా పరిణమించినది. విద్య కూడా ఉత్పత్తి లెక్కలలో లెక్కించబడుతున్నది.

ఈ అవస్థలో విద్యాబోధన పరిశ్రమయై కూర్చోవడంలో ఆశ్చర్యంలేదు. ఉపాధ్యాయులే విద్యాబోధన వృత్తిని పరిశ్రమగా గుర్తించి తగిన జీతభత్యాలు పెంచాలని కోరుతున్నారు. మిగతా వృత్తులలో పనిచేసే వారికి అన్ని విధాలా వేతనాలు పెరుగుతున్నప్పుడు ఆ కోరికను వీరు ఆ దృష్టితో వ్యక్తంచేయడంలో పొరపాటు ఏమీలేదు. అదికాకుండా విద్యాబోధన అన్ని పరిశ్రమలకు మూలమైన పరిశ్రమ. ఈ పరిశ్రమలో తగిన ప్రతిభావుత్పత్తులు వృద్ధిచేసుకొని జీవిత సంగ్రామంలోకి వ్యక్తులు ప్రవేశిస్తున్నారు.

అలాంటి స్థితిలో ఈ విద్యా పరిశ్రమ తీరుతెన్నులు ఎలా వున్నాయి? వీటి స్థితిగతులు ఆయా మయంగాను—అసంతృప్తికరంగాను వున్నాయనడంలో సందేహం లేదు. విద్యాబోధన కూడా ప్రస్తుతం ప్రభుత్వ—ప్రయివేటు రంగాలలో ఊపిరి పీలుస్తున్నది. అయితే ఈ ఊపిరి పీల్చడం ఏ అడ్డంకి లేకుండా జరిగితే బాగుండేది కాని కావలసినన్ని ఆటంకాలు వుండడం మూలానే విద్యారంగం విమర్శలకు గురి అవుతున్నది.

ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలు, పరిషత్తు అధికారం కిందవున్న విద్యాలయాల గురించి జనసామాన్యములో వున్న అసంతృప్తి ఇంతా అంతా కాదు.

అయితే ప్రస్తుతం శాస్త్రమెరుగుగా మంచి నిర్వహణతో ఉత్తమ స్థాయిలో విద్యాబోధన జరుగుతున్న విద్యాలయాలు ప్రయివేటు సంస్థల చేతులలోవున్నాయి. ఇందులో క్రైస్తవ మిషనరీల ఆధ్వర్యాన నడిచే విద్యాలయాల స్థాయి ప్రశంసనీయమని జనబాహుళ్యంలోవున్న ఒక అభిప్రాయంపట్ల పెద్దగా వేచీ పనీ వుండదు

కాని ఈ మిషనరీ విద్యాలయాలలో విద్యార్థుల నుండి వసూలు చేయబడుతున్న ఫీజులు పరిమితులను దాటిపోతూవున్నాయి. ప్రవేశ రుసుము విరాళాల రూపంలో వందల సంఖ్యలో తప్ప కిందికి దిగదు. ఆ తరువాత నెలనెలా ఫీజులు కూడా అధికంగానే వుంటాయి. విద్యాబోధన స్థాయి దృష్ట్యా ఉన్నత మధ్యతరగతి ప్రజలు ఈ విరాళాలు ఎట్లాగో కష్టపడి చెల్లించి పిల్లలను చేరుస్తున్నారు. అంతడబ్బు విద్యార్థుల నుండి రాబట్టిన తరువాత మిషనరీ విద్యాలయాల భవనాలు, విద్యాబోధనస్థాయి ఉత్తమ రీతిలో ఉండడం ఆశ్చర్యానికి తావివ్వదు.

అయితే అదేవిధంగా డబ్బు వసూలుచేస్తున్న ఇతర స్కూలు వేటు ఎయిడెడ్ పాఠశాలలస్థితి ఆ విధంగా మాత్రం వుండడం లేదు. ఈ ప్రయివేటు పాఠశాలలపై కొందరువ్యక్తులపెత్తనం సర్వదా వేలాడుతూవుంటుంది. ఈ పెత్తనదారుల చేతులలో ఆ పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయుల భవిష్యత్తు కూడా ఇమిడి వుంటుంది. అక్కడ ఆ సంస్థల వ్యక్తుల మధ్య మంచి సయోధ్యవున్న కాలంలో ఏ పేచీలేకుండా పాఠశాల సక్రమంగా నడిచే అవకాశాలు వుంటాయి. అలాలేని పక్షంలో కార్యకలాపాలే అధికం కాబట్టి ఈ పాఠశాలలు దుస్థితికి లోనైనాయి.

ప్రయివేటు పాఠశాలల నిర్వాహకుల మనస్తత్వాలేమ బట్టి విద్యార్థుల విద్యాబోధన స్థాయికూడా వుంటూ వుంది. ఈ నిర్వాహకులు పెద్ద మొత్తములో విరాళాలు పోగుచేసినా అవిద్యాలయాలలో విద్యాబోధనకు కావలసిన పరికరాలు వుండవు. విజ్ఞాన బోధనకు అవసరమైన ప్రయోగశాలలు కూడా వుండవు. పిల్లలు ఆడుకోడానికి సరియైన స్థలంకూడా వుండదు. చివరికి కొన్ని విద్యాలయాల భవనాలుకూడా మంచి స్థితిలో లేవు.

ఈ పాఠశాలలకు ప్రభుత్వం ధనసహాయం చేస్తున్నది. అధికంగా విరాళాలు వసూలుచేస్తే ఆ సహాయం నిలిపివేస్తామని కూడా అన్నారు. శాలీనులు పవిత్ర విద్యాలయాల్లో ఇవన్నీ నామమాత్రమైకూర్చున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మినహాయింపులన్నీ ఎగరూ ఆచరణలో పెట్టడంలేదు ఎక్కడికి వెళ్ళినా ఒక ఫీజు వసూలు చేయకేమో కాని మరికొన్ని పెట్టి ధనంద్వారా అత్యధికంగా రాబడుతున్నారు. శ్రీయోగాలంలో ఉచిత విద్యాబోధన పథకం నిష్పక్షమై కూర్చుంటుందన్నది తల్లిదండ్రులు తమ సంపాదనలో అధికభాగం పిల్లల చదువుకు వెచ్చించలేక సతమతమవుతున్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలలలో అవకతవకలు జరగకుండా కట్టుదిట్టాలు చేయడం అత్యంతావశ్యకం.

నానాటికి పెరుగుతున్న చైనా శక్తి

జెనీవా నిరాయుధీకరణ సమావేశంలో బ్రిటిషు మంత్రి వివరణ

జెనీవా, జూన్ 17

ప్రపంచ శాంతిరక్షణలో లేశయుద్ధమో నిర్ణయించగల శక్తిని ఈ శతాబ్దపు తృతీయ చతుర్థ భాగాంతానికి కమ్యూనిస్టుచైనా సంపాదించగలదని బ్రిటిష్ ప్రభుత్వ నిరాయుధీకరణ మంత్రి లార్డు ఛల్మాంటే చెప్పారు.

పదిహేడు రాష్ట్రాలు నిరాయుధీకరణ సమావేశంలో ప్రసంగిస్తూ చైనా తన అణు ఆయుధాల 70 శాతాన్ని ఏ దేశానికీ లేనంతటి పైమ్యము నేడు చైనాకున్నది; పైగా అది అణ్వస్త్రాలను కూడా సంపాదించుటకు ప్రయత్నిస్తున్నదని విరజాన్నారు.

ఈ శక్తిని చైనా ఎందుకు వినియోగిస్తుందో చెప్పలేమని తాము కోరితే ప్రపంచ నిర్మాణాన్ని కూడా నూర్చగలదని మాత్రం నమ్మకం చెప్పగలమని విరు తెప్పారు.

హాయత్‌నగర్ పంచాయతీ సమితిలో రంగులు వార్నిషుల తయ్యారీ యూనిట్‌కు రాష్ట్ర పరిశ్రమల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. భోజరెడ్డి అధ్యక్షత వహించారు.

కరీంనగరు జిల్లా పంచాయతీ పరిషత్ ద్వితీయ మహాసభలు

వేములవాడలో డా॥ ఎం. ఎస్. లక్ష్మీనర్సయ్యచే ప్రారంభం

వేములవాడ, జూన్ 17

కరీంనగర్ జిల్లా పంచాయతీపరిషత్ ద్వితీయ మహాసభ మొదటి సమావేశము జూన్ 11న వేములవాడ పంచాయతీ సమితి సభా మండపములో హుజూరాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఇ. బాగ్యరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశములో చిత్తు తీర్మానాలపై చర్చించారు. ఆరంభములో కరీంనగర్ జిల్లా పంచాయత్ పరిషత్తు అధ్యక్షులు శ్రీ డి. హనుమంతరావు ఈ మహాసభలో పంచాయతీరాజ్‌కు సంబంధించిన ప్రస్తుత సమస్యలను ప్రతిపాదించారు.

వేములవాడ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వై. హనుమంతరావు, హుస్నాబాద్ పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ ముకుందరెడ్డి, మంథని పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పి. శివరావు, సిరిసిల్ల పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ ఎ. రాజారెడ్డి, శ్రీ లక్ష్మారెడ్డి (మల్కాపూర్), శ్రీ భగవాన్ రావు మరియు శ్రీ కె. ఆనంద రావు చిత్తు తీర్మానములపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

జూన్ 12వ తేదీన వేములవాడ పంచాయతీసమితి సభా మండపములో పొద్దున 11 గంటలకు ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ పరిషత్ అధ్యక్షులు శ్రీ కె. వెంగళరావు అధ్యక్షతన మహాసభ ప్రారంభము జరిగింది.

కరీంనగరుజిల్లా పంచాయతీపరిషత్ అధ్యక్షులు శ్రీ డి. హనుమంతరావు స్వాగతోపన్యాసముచేస్తూ కరీంనగర్ జిల్లా పంచాయతీరాజ్ పరిషత్‌గురించి వివరించారు.

కరీంనగర్ జిల్లాలో ఒక జిల్లా పరిషత్తు, 14 పంచాయతీ సమితులు మరియు 680 గ్రామ పంచాయతీలు లున్నవు. జిల్లాలో 6 గ్రామ పంచాయతీలలో మహిళలు సర్పంచులుగా యెన్నుకోబడ్డారు. జిల్లాలో 1964-65లో 178 పంచాయతీలలో 100 % వసూలు కాగా 1965-66లో 204 పంచాయతీలు 100 % వసూలు చేసినవి అన్నిటికన్న ఎక్కువ మెట్ట పల్లి పంచాయతీసమితిలోని 60 గ్రామ పంచాయతీలలో 45 గ్రామ పంచాయతీల మొత్తము డిమాండ్ రూ. 2,14,545 19లో రు.1,65,951-87 వసూలు, శాతము 77 % మొత్తం జిల్లాలోని పంచాయతీల వసూల డిమాండు రూ. 21,70,975.65 కు గాను రూ. 9,82 742 18 వసూలు చేయబడినవి. అనగా 45 % వసూలు అయినవి అని చెప్పారు.

పంచాయతీరాజ్ అమాత్యులు డా॥ ఎం. ఎస్. లక్ష్మీనర్సయ్య, ఈ మహాసభకు ప్రారంభోత్సవము చేస్తూ సర్పంచులు, పంచాయతీ రాజ్యతట్టములు మరియు తమ కర్తవ్యములు గురించి తెలుసుకొనడము యెంతైనా మంచి, ఇలాంటి మహాసభలు లాభదాయకముగా ఉంటవి గ్రామాలలో మంచినీటి సరఫరా చేయుటకు ప్రత్యేకముగా ఏర్పాట్లు చేయండి. దీనికొరకు ప్రజల విరాళాలుకూడా ఇవ్వవలసిన అవసరం లేదు. ప్రజల జీవిత అవసరాలు పూర్తి కావడమే రామరాజ్యము స్థాపించుట అవుతుంది. రామరాజ్యం పంచాయతీ రాజ్యము ద్వారానే రాగలుగుతుంది మన దేశము వ్యవసాయ దేశము కాని విదేశాలనుండి ధాన్యము తెప్పించుకొనవలసి మనకు శోచనీయము. పుక్కటాన్న పంటకు కరీంనగరంజిల్లా యావద్దేశములో పేరు పొందినదని అన్నారు.

శ్రీ కె. కె. గోపరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల కార్యకలాపాలు సరైన పద్ధతిలో జరుగక పోతే పంచాయతీ సమితి మరియు జిల్లా పరిషత్‌లో కూడా సక్రమముగా పని జరగటానికి వీలు ఉండదు. గ్రామ పంచాయతీలలో సక్రమముగా పని జరగటము లేదంటే దానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు లేకపోవడము ముఖ్యకారణము ప్రస్తుతము ఆర్థిక పరిస్థితులు బాగుగ లేవు కనుక గ్రామ పేనకులకే ఆ అధికారము అప్పగించడము మంచిదని అన్నారు.

తర్వాత కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టడము జరిగింది తీర్మానాలపై అభిప్రాయము ప్రకటిస్తూ ఇప్పుడే పంచాయతీ సంస్థలలో ఉద్యోగుల సంఖ్య చాలా పెరిగింది. ఇంకా కొత్త ఉద్యోగాలను ఏర్పాటు చేయడము అయా సంస్థలపై ఒక భారము కాగలదనీ, గ్రామ పేనకులకే ఎగ్జిక్యూటివ్ అధికారాలు ఇవ్వవలయునని శ్రీ ఎం. రాజగోపాలరెడ్డి (ఎం. ఎల్. ఎ) కూలిచారు.

గంగాధర పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వి. తిరుపతిరావు సర్పంచుల ఎన్నిక వరకే పరోక్ష ఓటింగు పద్ధతి అరుగ వచ్చునని తెలియజేశారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (ఎం. ఎల్. ఎ.) మాట్లాడుతూ, మన దేశములో ప్రజాస్వామ్యము పూర్తిగా సుస్థిరత్వము పొందలేదు కనుక గ్రామ పేనకులకే అధికారము అప్పగించవలసి వస్తుంది అన్నారు.

శ్రీ యతులు జ్వాలారెడ్డి (మల్కాపూర్), శ్రీ ఆనందరావు, గంగం వెంకటరెడ్డి, నారాయణరావు, భగవాన్ రావు ఈ సమావేశములో ప్రసంగించారు.

జూన్ 12వ తేదీన వరంగల్ కరీంనగర్ జిల్లా పంచాయతీ పరిషత్ అధ్యక్షులు శ్రీ డి. హనుమంతరావు అధ్యక్షతన రెండవ సమావేశము జరిగింది. ఈ సమావేశములో తీర్మానములపై చర్చలు జరిగినవి.

హుస్నాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ముకుందరెడ్డి పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు పరోక్షపద్ధతిన జరుగు పద్ధతిపై జరగాలని చెప్పారు.

సాహిత్య రంగంలో పోతుకూచి

—శేషశ్రీ

పుష్కరం క్రితంమాట.

ఇంకా పైమాటే ..

1952 ... అంటే 14 సంవత్సరాల క్రితం.... అప్పుడు హైదరాబాద్‌లో సాహిత్య కార్యక్రమాలు కొంతమేరకు జరుగుతుండడం వల్ల నయితేనేం పైగా కొత్తగా రచనలు సాగించే వారికి ఒక ఆశలాంధ్రివెలిక, ఒక ప్రోత్సాహవాక్యమూ లభిస్తూ ఉండకపోవడం వల్లనయితేనేం ఒక కొత్త సాహిత్యరూపం వెలియడం అవసరంగా భావించారు అంతా. భావిచేవారి సంఖ్య పెరుగుతున్నా చానికి రూపకల్పనచేసి ఆనందక్షణం కల్పించడానికి ఎవరూ సిద్ధంకట్టలేదు అప్పటికే రాజధాని నగరంలో నలుగురితో పరిచయము కల్పించుకొని, రచనా వ్యాసంగము సాగిస్తూ ఆంధ్ర సచివాలయ నిర్వహించిన ప్రథమ నవలల పోటీలలో "తదయ తిరణాలు" నవలకు ప్రథమ బహుమతి పొందిన పోతుకూచి సాంబశివరావు ఈ ఉద్యమాన్ని ఆరంభించారు. అటు తెలంగాణా రచయితల సంఘంలోని పెద్దలనూ, ఇతురచనా రంగంలో శాలూ నుతూన్న యువకులను కూడగట్టుకొని నవ్య సాహితీ సమితిని నెలకొల్పాడు. నెలకొల్పింది మొదలు చేటివరకూ పర్యత్యక్షంగానో పరోక్షంగానో తానే దాని నిర్వహణ కార్యక్రమాలు తానే నిర్వహిస్తూ నెలనెలా రచయితల సమావేశాలూ, గోష్ఠులూ నడిపిస్తున్నారు. ఈ సమావేశాలూ, గోష్ఠులూ ఎందరో యువ రచయితలకు చక్కని అవకాశాలు కల్పించాయి. వారి వారి రచనలు చదివించడానికీ, ఆ రచనలపై అభివేశపరులభిప్రాయాలు గమనించి కొత్తదారులు తొక్కడానికీ అవకాశ మిచ్చాయి. ఇందుకోసమే నవ్యసాహితీ సమితి పత్రికా ఒక సమాచార పత్రిక, కొన్ని పుస్తకాలూ ప్రచురించి నవ్య సాహితీ సమితికి దేశవ్యాప్తంగా ప్రతినిధులను ఏర్పరచి దాని అభివృద్ధికి ఒకవంక కృషిచేస్తూనే మరొకవంకను నెలకొల్పారు.

దీనిపేరు ఆంధ్ర విశ్వ సాహితి. తెలుగు సాహిత్యం ఎంత సుసంపన్నమయినదో, దాని వైశిష్ట్యం, వైవిధ్యాలు తేటితో ఇతర ప్రాంతీయులకు ఇతర భాషాభాషులకు తెలియజేయడానికి చెప్పుకోదగిన కృషి యేమీ జరగలేదు. దానిఅవసరం ఎంత ఉందో గుర్తించి పెద్దల మీద గంభీరముగా పలికే వారెవరూ ఆకృషికి పూనుకున్న వారయ్యారుకాదు. అందుకు పడుచువాడు పోతుకూచి తేలియలకూ విడిపోయిలకూ మన సాహిత్యసంపదను అందజేయడానికి తద్వారా మన ప్రతిష్ఠను పలుతోట్ల జ్వాపించడానికి అమవుగా ఇంగ్లీషులో ఒక పత్రిక వెలకొల్పి దాని లో తెలుగుసాహితీ సంస్కృతులను గురించి ప్రముఖుల రచనలు ప్రచురిస్తూ విశిష్టమయిన సేవచేస్తున్నాడు. అటు నవ్య సాహితీసమితి, ఇటుఆంధ్రవిశ్వసాహితి రెండింటినీ నిర్వహిస్తూనే మరెన్నో బృహత్తర కార్యక్రమాలు తలపెట్టి అమోఘంగా నిర్వహించి పదిమంది చేత వాహవా పొందుతున్నాడు. అందులో ముఖ్యమయినవి అఖిల భారత తెలుగు రచయితల మహాసభలు. ఈ మహాసభలను తొలుత హైదరాబాద్‌లో తరువాత రాజమహేంద్రవరంలో, అనంతరం తిరుపతిలో మహావైభవముగా నడిపించి, ఆయా రంగాలలో ప్రముఖులందరి మన్ననలూ పొందాడు. ఆ మహాసభలలో వివిధ ప్రాంతాల రచయితలకు పరస్పరం కలుసుకొని పంచుకొని, ఒకరిభావాలొకరు వివరించుకునే అవకాశాలు కల్పించి వారి అందరి అభినందనలూ అందుకున్నాడు.

ఇన్నిటిని మించి చెప్పుకోదగింది. కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయ పత్రికోత్సవాల నిర్వహణ. ప్రత్యేకం అవతరోత్సవ నిర్వహణకే భాషానిలయ కార్యదర్శిత్వ భారంవహించి, రాజధాని నగరంలోని సర్వ రంగాల ప్రముఖుల సహకారం పొందించి ఆ ఉత్సవాలను ఉదాత్తంగా నడిపించిన ఖ్యాతి దక్కించుకున్నాడు. ఇన్ని బృహత్కార్యాలను నిర్వహిస్తూ తనరచనా వ్యాసంగము పెంపొందించుకుంటూ, నాట్యకళ సమాయ సంపాదకుడుగా అనేక ఇతర సంస్థల కార్యక్రమాలపాలలో పాల్గొంటూ రాజధాని నగరములో విద్యావంతులు తలపెట్టే ప్రతి సత్కార్యక్రమానికీ పడుచువాడు, సాయపడే విధేయ సేవకుడు పోతుకూచి. ప్రజాసేవ, సాహిత్య వ్యవసాయ జీవయాత్రగల పోతుకూచికి ఈ సందర్భంలో అభినందిస్తున్నాను.



కరువు నివారణకు ప్రణాళికా శాఖ సూచనలు

హైదరాబాద్, జూన్ 17

ఆంధ్రలో కరువుకు గురయ్యే ప్రాంతాలను అభివృద్ధి చేయడము మండి రక్షించుటకు, 157 కోట్ల రూపాయల ఖర్చుతో రాష్ట్ర ప్రణాళికాశాఖ ఒక పథకాన్ని తయారుచేసింది.

కరువు పరిస్థితులను చర్చించుటకు తిరుపతిలో 19వ తేదీన జరుగనున్న సమావేశములో చర్చించుటకు దీనిని తయారు చేశారు.

రాయలసీమలో కరువు నివారణ చర్యలు మాత్రం వివరంగా ఈ నివేదికలో పొందుపరచారు.

గంగాధర పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వి. తిరుపతిరావు సర్పంచుల ఎన్నిక వరకే పరోక్ష ఓటింగు పద్ధతి అరుగ వచ్చునని తెలియజేశారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (ఎం. ఎల్. ఎ.) మాట్లాడుతూ, మన దేశములో ప్రజాస్వామ్యము పూర్తిగా సుస్థిరత్వము పొందలేదు కనుక గ్రామ పేనకులకే అధికారము అప్పగించవలసి వస్తుంది.

శ్రీ యతులు జ్వాలారెడ్డి (మల్కాపూర్), శ్రీ ఆనందరావు, గంగం వెంకటరెడ్డి, నారాయణరావు, భగవాన్ రావు ఈ సమావేశములో ప్రసంగించారు.

జూన్ 12వ తేదీన వరంగల్ కరీంనగర్ జిల్లా పంచాయతీ పరిషత్ అధ్యక్షులు శ్రీ డి. హనుమంతరావు అధ్యక్షతన రెండవ సమావేశము జరిగింది. ఈ సమావేశములో తీర్మానములపై చర్చలు జరిగినవి.

హుస్నాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ముకుందరెడ్డి పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు పరోక్షపద్ధతిన జరుగు పద్ధతిపై జరగాలని చెప్పారు.

విజయవాడ అగ్నిబాధితులకు చౌకధరల సిమెంటు, రేకులు

హైదరాబాద్, జూన్ 17

ఇటీవల విజయవాడలో అగ్నిప్రమాదాలకు లోనయిన కుటుంబాలకు వారి ఇళ్ళపైకప్పులకోసం హైదరాబాద్ అసెస్టాస్ సీట్స్ కంపెనీ తగ్గింపు ధరలో సిమెంటురేకులను సరఫరా చేయడానికి అంగీకరించినది. ఈ అగ్నిప్రమాద బాధితులకు అవసరమయ్యే 5 లక్షల చదరపు అడుగుల సిమెంటు రేకులను ఒక్క లక్ష రూపాయలకు మాత్రమే ఇస్తారు. అసలు ఈమొత్తం రేకులఖరీదు రూ. 3.5 లక్షలు.

రూ. 12 కోట్లకు పైగా టెలిఫోన్ పరికరాల కంపెనీ అమ్మకాలు

1966-67 లో రూ. 90 లక్షల విలువదేవే టెలిఫోను పామగ్రాం ఎగుమతి

న్యూఢిల్లీ, జూన్ 17

బెంగ్లూరులో ప్రభుత్వ నిర్వహణ కింద ఉన్న భారతీయ టెలిఫోన్ పరిశ్రమల లిమిటెడ్ కంపెనీ అమ్మకాలు 1965-66లో రూ. 12 కోట్లకు చేరాయి. ఇంతకు ముందు సంవత్సరము ఈ కంపెనీ 1965-66 లో సింగాపూర్, నేపాల్, సింగపూర్, మలేసియా నుంచి కొన్ని ఇతర దేశాలనుంచి రూ. 61 లక్షల విలువల మేరకు ఆర్డర్లు వచ్చాయి. మలేసియా సింగపూర్, కువైట్, పోర్చుగీసు, వియత్నామ్, గ్రీసు, సిక్కిమ్, ఉగాండా, సిరియా, సింహళం, రష్యా, బెల్జియమ్, ఇరాన్, న్యూజిలాండ్, నేపాల్, థాయ్‌లాండ్, అఫ్‌గనిస్తాన్ కలిపి కొన్ని ఇతర దేశాలకూ రూ. 9.85 లక్షల విలువదేవే టెలిఫోన్ సామగ్రులు ఎగుమతిఅయ్యాయి. 1966-67లో ఈ సంవత్సరము రూ. 90 లక్షల విలువ మేరకు పెరుగగలవని ఆశించబడుతోంది.



కమలానెహ్రూ గర్ల్స్ పాలిటెక్నిక్ హైద్రాబాద్

పాత విద్యార్థులకు సూచన

